Saturday 28. Jul 2012

ఆంధ్రజ్యోతి

Temperature:34.5°C

www.andhrajyothy.com

TELUGU FILMNAGAR BAATEIN





## 'కిన్నెర'కు అండగా ప్రవాసాంధ్రులు




(కె.వి.ఎన్.ఎం. ప్రసాద్) న్యూజెర్సీ, మార్చి 25: భారతదేశంలో పేద బాలలను ఆదుకోవాలన్న సదాశయంతో ఆవిర్భవించిన కిన్నెర మెమోరియల్ ట్రస్ట్ నిధి సేకరణ కోసం శనివారం రాత్రి న్యూజెర్సీలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ప్రవాసాంధ్రుల నుంచి అనూహ్య స్పందన లభించింది. దాదాపు వేయి మందిదాకా హాజరై కిన్నెర ఆశయానికి అండగా నిలిచారు. తెలుగువారితోపాటు గుజరాతీలు కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలో వచ్చి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. న్యూజెర్సీలోని స్ట్రాండ్ థియేటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనేక తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అధికశాతం ఆహూతులు భారతీయ సంప్రదాయిక దుస్తులు ధరించి వచ్చారు. థియేటర్ లోపల బజ్జీలు, సమోసాలు విక్రయించడంతో పూర్తిగా భారతీయ వాతావరణం కనిపించింది. న్యూజెర్సీకి చెందిన ఇ.బి.సి. రేడియో కళాకారిణి వాణీబాల ఐదా మధ్యమధ్యలో ర్యాప్ గీతాలను ఆలాపిస్తూ ప్రేక్షకులను హుషారెత్తించారు. సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలిచిన దివంగత కిన్నెరకు ఒక నిమిషం పాటు మౌనం పాటించడం ద్వారా నివాళులర్పించారు.

సాయంత్రం నాలుగున్నరకు ప్రారంభమైన కార్యక్రమం రాత్రి 9 గంటలకు ముగిసింది. ముఖ్యఅతిథిగా వచ్చిన న్యూజెర్సీ శాసనసభ్యుడు ఉపేంద్ర చివుకుల, టి.ఎఫ్.ఎ.ఎస్. ప్రెసిడెంట్ సత్యవేణి రావు, ఫౌండర్ ట్రస్టీ రాజా కంటమనేని, శంకర రావు, రవీంద్రనాథ్ గుత్తికొండ తదితరులు ప్రసంగించారు. చివరికి లాటరీ ద్వారా విజేతలుగా ఎంపికైన వారికి మాధవి బొట్టు బహుమతులు అందజేశారు. టికెట్ల విక్రయం ద్వారా సమకూరిన నిధిని భారతదేశంలో పేద బాలల ఆరోగ్య సంరక్షణ కోసం తాము నిర్వహించే సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ప్రవాస భారతీయులు ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగా వారు పిలుపునిచ్చారు.

Discuss
Mail
Print
Back
Top
Home